క్లుప్తంగా

నాడు - నేడు పనుల పరిశీలన



కరకవలసలో నాడు - నేడులో నిర్మిస్తున్న మరుగు దొడ్లు, ట్యాంకు నిర్మాణం పరిశీలిస్తున్న ఎంఈఓ

వేపాడ: మండలంలోని కరకవలస ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు - నేడు పనులను ఎంఈఓ బాలభాస్కరరావు శుక్రవారం పరిశీలించారు. నిర్మాణాల నాణ్యతను తనిఖీ చేసి త్వరితగతిని పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం దబ్బిరాజుపేట ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరు, వర్కుబుక్స్, లెసెన్ ప్లాన్స్ పరిశీలించారు. మధ్యాహ్నం జగనన్న గోరు ముద్ద నిర్వహణ మెనూ అమలు తీరును పరిశీలించి నిర్వాహకులు తయారుచేసిన వంటలను రుచి చూశారు. మెనూ అమలు చేయటంతో పాటు పరిసరాల పరిశుభ్రత, నాణ్యత, పాటించాలని నిర్వాహకులకు సూచించారు.

పంటల వివరాలు సరిగా నమోదు చేయాలి



సమావేశంలో పాల్గొన్న ఏడీ విజయ

జామి: రైతుల పంటల వివరాలు తప్పుగా నమోదైతే సరి చేయడానికి తగు చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎల్.విజయ అన్నారు. జామి సచివాలయం 3 ఆర్‌బీకేలో వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో అపరాల పంట దిగుబడులు, మద్దతు ధర తదితర అంశాలపై చర్చించారు. రబీ పంటల నమోదు వివరాలను రైతుల వారీగా చదివి వినిపించారు. వివరాలను సామాజిక తనిఖీల నిమిత్తం ఆర్‌బీకేలో జాబితాలు ఉంచినట్టు వెల్లడించారు. సమావేశంలో వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్, పలువురు రైతులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

భోగాపురం: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వచ్చేనెల 21న నిర్వహించనున్న 6వ తరగతి ప్రవేశపరీక్షకు సంబంధించి ఈ నెల మూడో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ పార్వతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఓసీ, బీసీ కులాలకు చెందిన విద్యార్థులు 2012 సెప్టెంబర్ 1, 2014 ఆగస్టు 31 మధ్య.. ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన విద్యార్థులు 2010 సెప్టెంబర్ 1, 2014 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. ప్రభుత్వం లేక ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో నిరవధికంగా 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలు చదివి ఉండాలన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ పొంది ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు జిరాక్స్ కాపీలతో పాటు విద్యార్థి స్టడీ సర్టిఫికెట్, ఆధార్, రేషన్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలను పాఠశాలకు అందజేయాలని తెలిపారు.

కనెక్టివిటీ ఉంటేనే అభివృద్ధి

శృంగవరపుకోట: ఏ ప్రాంతం అభివృద్ధికైనా కనెక్టివిటీ చాలా అవసరం. కనెక్టివిటీ ఉంటే ప్రాంతం అభివృద్ధితో పాటూ ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్.నరసింహారావు చెప్పారు. మండలంలో వెంకటరమణపేట గ్రామాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ కల్లాలు, పొలాలకు వెళ్లేందుకు ట్రాక్ మీదుగా వెళ్లాల్సి వస్తోందని, దశాబ్దాలుగా తమ సమస్యలు ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. గ్రామస్తులు చూపిన స్థలాన్ని పరిశీలించిన మీదట ముందుగా రైల్వే ఇంజినీర్లను పంపి, పరిశీలన చేయించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించా..

విజయనగరం: ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మారుమూల ప్రాంతాల్లో సైతం తాగునీటి సమస్యలను పరిష్కరించామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఇందులో భాగంగానే ఉప్పునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ధర్మపురి ప్రాంత ప్రజలకు మున్సిపల్ కార్పొరేషన్ కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామని చెప్పారు. నగరంలోని 30వ డివిజన్ ధర్మపురిలో నూతనంగా ఏర్పాటు చేసిన కుళాయి కనెక్షన్లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శుక్రవారం ప్రారంభించారు. ధర్మపురి చేరుకున్న ఆయనకు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పతివాడ గణపతిరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కనకల కృష్ణ మాట్లాడుతూ.. ధర్మపురిలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సమస్య తెలుసుకున్న కోలగట్ల రూ. 20 కోట్లతో తాగునీటి ట్యాంక్ నిర్మించారని చెప్పారు. తాజాగా కుళాయి కనెక్షన్లను ప్రారంభించి ప్రజల దాహార్తిని తీర్చారన్నారు. మరోసారి ఆయనను శాసనసభ్యుడిగా గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు పూసర్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షపాతి సీఎం జగన్

● ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



మహిళకు ఇంటి పట్టాను అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస : రాష్ట్రంలో ప్రజల పక్షాన నిరంతరం ఆలోచించే మంచి మనసున్న మారాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కొనియాడారు. మండలంలోని కొత్తవలస మేజరు పంచాయతీ సచివాలయం 3 బలిఘట్టాం గ్రామం వద్ద నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా అర్హులైన 222 మంది పట్టాలు పొందిన వారికి రిజిస్ట్రేషన్ పత్రాలను శుక్రవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా గడిచిన నాలుగున్నరేళ్లలో అర్హులైన వారందరికీ పథకాలు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డిదేనని పేర్కొన్నారు రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యమని, దీని పేరుతో నిధులు మింగేశారన్నారు. ప్రజలను మోసం చేసిన టీడీపీ నాయకులను నమ్మొద్దని కోరారు. ఎన్నికల వేళ వచ్చే టీడీపీ, జనసేన నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రస్తుత సంక్షేమ పథకాలు మళ్లీ మళ్లీ అందుకోవాలంటే జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకే ఓటు వేయాలని కోరారు. అంతకు ముందు బలిఘట్టాంలో 126 మందికి, తుమ్మికాపల్లి 10, ముసిరాం 16, కాటకాపల్లి 2, చిన్నరావుపల్లి 4, నిమ్మలపాలెంలో 57 మందికి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, సర్పంచ్ మచ్చ ఎర్రయ్యారామస్వామి, పార్టీ నాయకులు పెదిరెడ్ల సూరిబాబు, వెంకన్నపాత్రుడు, వై.మాధవరావు, తహసీల్దార్ ఎస్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు



నాగంపేటలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: ప్రజల ముంగిటకే సేవలు అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పిలి అనంతం అన్నారు. మండలంలోని రావివలస పంచాయతీ పరిధి నాగంపేట గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఒక్కో ఇంటిలో లబ్ధిదారులకు అమలు జరిగిన సంక్షేమ పథకాలు బుక్‌లెట్‌ను కుటుంబాలకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నూటికి నూరు శాతం సంక్షేమ పథకాలను అమలు చేసారని చెప్పారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో జెండాలు చూసి, ఓటు వేసిన వారికి లంచాలు తీసుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తే ప్రస్తుత ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పనస అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



కొత్తవలస సర్పంచ్ యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యేఅప్పలనరసయ్య

బొండపల్లి: మండలంలోని ఎం.కొత్తవలస గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు, గ్రామ సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావును ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శుక్రవారం పరామర్శించారు. శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యానికి గురవడంతో ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండదండలుగా ఉంటుందని చెప్పారు. ఆయన వెంట ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్య ప్రకాశరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ, నాయకులు ఎం.నారాయణమూర్తి రాజు, మీసాల తులసీరాం, వేంద్రాం సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత

బొండపల్లి: అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తూ ముందుకు వెళ్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బోడసింగి జగదీశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని బోడసింగిపేట గ్రామంలో జగనన్న లేఅవుట్లలోని ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి అందించిన పట్టాలను 160 మందికి శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం లక్షలాది రుపాయలు విలువ చేసే ఇంటి స్థలాలను ఉచితంగా ఎటువంటి భారం లేకుండా రిజిస్ట్రేషను చేసి పట్టాలను అందించిందన్నారు. ఆర్.ఐ సతీష్, వీఆర్ఓ బి.రవి, వైఎస్సార్‌సీపీ నాయకులు మోహనరావు, అప్పారావు, రామునాయుడుతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేడు ఆర్‌బీకే ప్రారంభం

గజపతినగరం రూరల్: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం మండలానికి రానున్నారని ఎంపీడీఓ జయంత్ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. మండలంలోని గంగచోళ్లపెంట గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ కేంద్రాలను ఆయన ప్రారంభించనున్నారని అనంతరం పట్రువాడ గ్రామానికి వెళ్లే దారిలో చంపావతిపై నిర్మాణం పూర్తి చేసుకున్న వంతెనను, సంబంధిత బీటీ రహదారిని ఆయన ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొననున్నారని తెలిపారు.

నేడు మండల సమావేశం

గజపతినగరం రూరల్: మండల సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరగనున్నట్టు ఎంపీడీఓ జయంత్‌ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అధ్యక్షతన జరగనున్న సమావేశానికి సభ్యులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.


వివాదాలకు దూరంగా ఉండాలి

దత్తిరాజేరు: ఎన్నికల సమయంలో ప్రజలు వివాదాలకు దూరంగా ఉండాలని ఎస్ భూర్జవలస ఎస్ఐ లక్ష్మీప్రసన్నకుమార్ కోరారు. గురువారం రాత్రి కె.కృష్ణాపురంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామస్తులకు ఎన్నికల నిబంధనలను వివరించారు. ఎక్కువగా యువకులు వలనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. యువత చెడు వ్యసనాలకు గురికాకుండా చూడాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

మెరకముడిదాం: మండలంలోని గర్భాం ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి నోటిఫికేషన్ జారీ అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డివిఎస్.అరుణకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులని ఆమె తెలిపారు. ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 21న 10 గంటల నుంచి 12 గంటల వరకు ఆదర్శ పాఠశాలలోనే పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఎంపీడీఓగా నిశ్చల బాధ్యతల స్వీకరణ



ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన నిశ్చల

వేపాడ: ఎంపీడీఓగా కె.నిశ్చల శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు వేపాడ ఎంపీడీఓగా పని చేసిన బీఎస్ఎన్ పట్నాయక్ గత నెలలో అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలానికి బదిలీపై వెళ్లటంతో ఆ పోస్టు ఖాళీగా వుంది. అప్పటి నుంచి ఈఓపీఆర్డీ జి.పద్మకు ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగించారు. నిచ్చెల శుక్రవారం వేపాడలో ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను సంబంధిత బాధిత కుటుంబాల సభ్యులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఎల్.కోట, కొత్తవలస, వేపాడ మండలాలకు చెందిన ఏడుగురు బాధితులకు వివిధ ఆరోగ్య సమస్యల కారణంగా మంజూరైన రూ.5లక్షల 60వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల పాలనలో పేదలకు ఇంత పెద్ద మొత్తంలో సీఎంఆర్ఎఫ్ అందిన దాఖలాల్లేవని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షాన ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జామి, ఎల్.కోట, వేపాడ మండలాల పార్టీ అధ్యక్షులు జి.రవికుమార్, గుమ్మడి సత్యనారాయణ, ఎం.జగన్నాథంతో పాటు వాకాడ రాంబాబు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలన



ఎన్నికల సిబ్బంది, అధికారులతో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ కళ్యాణచక్రవర్తి

గజపతినగరం: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేలా చూడాలని డీఆర్‌డీఏ పీడీ ఎ.కళ్యాణ చక్రవర్తి స్థానిక ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈవీఎం, బ్యాలెట్ పేపర్ తదితర ఎన్నికల సామగ్రిని భద్రపరిచే స్ట్రాంగ్ రూమును ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడుతుందని, ముందుగానే స్ట్రాంగ్ రూమ్‌ను సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ పత్రాలు సక్రమంగా లేకపోయినా సాంకేతిక సమస్యలు తలెత్తిన స్ట్రాంగ్ రూమ్‌లోనే వాటిని సరిచేసి ఎన్నికల సమయానికి ముందే సిద్ధం చేసేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ అధికారి ఉమాశంకర్, తహసీల్దార్ సిహెచ్‌వి.రమేష్, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, వెలుగు ఏపీఎం యు.జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేవలతో ప్రజల మన్ననలు పొందాలి



వలంటీర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎంపీడీఓ, వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: గ్రామ వలంటీర్‌గా వచ్చిన అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ డి.శ్వేత అన్నారు. మండలంలోని కర్లాం, నిమ్మలవలస, చీపురుపల్లి పంచాయతీల్లో ఖాళీలు ఏర్పడిన వలంటీర్ పోస్టు స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించినట్టు చెప్పారు. అందులో భాగంగానే నూతనంగా ఎంపికైన వారికి శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడులతో కలిసి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ఎంతో మంది యువతీ, యువకులు ఉన్నప్పటికీ కొంతమందికి మాత్రమే వలంటీర్‌గా అవకాశం వస్తోందన్నారు. 50 నివాసాలకు సేవలు అందించే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. పారదర్శకంగా సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బాణాన శ్రీనివాసరావు, రఘుమండ త్రినాథ్, కోరుకొండ దాలయ్య, రొతు కనకరాజు, బొంతు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో రేపు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ




జామిలో వైద్యసిబ్బందితో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మి


బొండపల్లి: ఐదేళ్లలోపు వయసు కలిగిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసేలా వైద్య సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ఎస్.హరిహరరావు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో దేవుపల్లి, బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వైద్య సిబ్బందితో పాటు ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుర్తించిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఆదివారం చుక్కల మందు వేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. శతశాతం చుక్కలు వేసేలా సమన్వయంతో సిబ్బంది పని చేయాలని సూచించారు. సమావేశంలో ఈఓపీఆర్‌డీ సుగుణకరరావు, బొండపల్లి, దేవుపల్లి పీహెచ్‌సీల వైద్య సిబ్బంది, ఏఓ డి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జామి: ఆదివారం జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వైద్యాధికారిణి సామ్రాజ్యలక్ష్మి తెలిపారు. బూత్ టీం సభ్యులతో స్థానిక పీహెచ్‌సీలో శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 3344 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేయాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.అనిల్‌ప్రేమ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ తొలి రోజు పరీక్షలు



గుర్ల: పరీక్ష కేంద్రం వద్ద హాల్‌టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



కొత్తవలస: పరీక్షలు రాసి వెలుపలకు వస్తున్న విద్యార్థులు

గజపతినగరం: ఇంటర్మీడియెట్ పరీక్షలు తొలి రోజు శుక్రవారం అన్ని కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ పరిశీలించారు. మండల కేంద్రంలో గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదిత్య డిగ్రీ కళాశాల, సాయి సిద్ధార్థ, శ్రీకృష్ణ కళాశాలలో పరీక్షలు ప్రారంభమయ్యాయి.

గుర్లలో..

గుర్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 349 విద్యార్థులకుగాను 342 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఏడుగురు విద్యార్థులు హాజరు కాలేదని కళాశాల సిబ్బంది తెలిపారు.

ప్రశాంతంగా పరీక్షలు

వేపాడ: మండల కేంద్రమైన వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ కేంద్రంలో గురుకుల పాఠశాల, ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాల వేపాడ జి.జె.కళాశాలకు చెందిన 222 మంది విద్యార్థులకుగాను 211 మంది హాజరైనట్టు 11 మంది పరీక్షకు గైర్హాజరైనట్టు ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ బి.భాస్కర్ తెలిపారు. డిపార్టుమెంటు ఆఫీసర్‌గా డీజే మోహనరావు వ్యవహరించారు. శనివారం ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం అవుతాయని తెలిపారు.

కొత్తవలసలో..

కొత్తవలస: ఇంటర్ పబ్లిక్ పరీక్షలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలోని ప్రగతి కళాశాల, వాగ్దేవి కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రగతి డిఫెన్స్ అకాడమి కళాశాలల్లో కేంద్రాలు కేటాయించారు. మండలంలోని 686 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు తొలి రోజు రాయాల్సి ఉండగా 20 మంది గైర్హాజరైనట్టు ఆయా కేంద్రాల అధికారులు తెలిపారు.


మెరకముడిదాంలో...

మెరకముడిదాం : మండలంలో సోమలింగాపురం జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షలకు మొత్తం 212 మంది విద్యార్థులు హాజరై కావాల్సి ఉండగా...207 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ పరీక్షలకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.. శనివారం నుంచి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు.

ఎస్.కోటలో...

శృంగవరపుకోట : పట్టణంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివేకానంద జూనియర్ కళాశాల, పుణ్యగిరి జూనియర్ కళాశాల, ఎ.వి.ఎన్ కళాశాల, చైతన్య జూనియర్ కళాశాల, విజ్ఞానజ్యోతి జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పరీక్ష కేంద్రాలను కేటాయించారు.

80 శాతం పింఛన్ల పంపిణీ



చీపురుపల్లి రూరల్: రణస్థలం మండలంలోని రాయవలసలో వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సుధాకర్

దత్తిరాజేరు: మండల వ్యాప్తంగా 17 సచివాలయాల పరిధిలో వైఎస్సార్ సామాజిక పింఛన్ల పంపిణీ 80 శాతం తొలి రోజు శుక్రవారం జరిగినట్టు ఎంపీడీఓ చంద్రకుమారి తెలిపారు. 35 గ్రామ పంచాయతీలలో 256 మంది వలంటీర్లు ఉదయం నుంచి ఇంటింటికి వెళ్లి పింఛన్‌దారులతో బయోమెట్రిక్ వేయించి నగదు అందజేశారు. గడసాం, వంగర గ్రామాలలో వలంటీర్లు ఉపాధి హామీ పనులు వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో పింఛన్ అందజేత

చీపురుపల్లి రూరల్ (గరివిడి): గరివిడి మండలంలోని అర్తమూరు గ్రామానికి చెందిన పింఛన్ లబ్ధిదారుడు వెలుచూరి రాములు పైడితల్లి ఆరోగ్య పరిస్థితి బాగోలేక శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని రాయవలస గ్రామంలో కూతురు వద్ద అల్లుడు ఇంటిలో ఉంటున్నాడు. ఈ నెల మార్చి-1న అందించాల్సిన వైఎస్సార్ పింఛన్‌ను అదే పంచాయతీకి చెందిన గ్రామ వలంటీర్ పిల్లా సుధాకర్ రణస్థలం మండలంలోని రాయవలస గ్రామంలో ఇంటి వద్దకు వెళ్లి వృద్ధాప్య పింఛన్‌ను అందించడంతో లబ్ధిదారుడు ఎంతో ఆనందపడ్డాడు.

పోలింగ్ కేంద్రాల్లో సంపూర్ణ సదుపాయాలు



పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలపై ఆరా తీస్తున్న కమిషనర్ మల్లయ్యనాయుడు

విజయనగరం: నగరంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం. మల్లయ్యనాయుడు శుక్రవారం పరిశీలించారు. స్థానికంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలను క్షుణ్ణంగా గమనించారు. రాజీవ్‌నగర్ ప్రాథమిక పాఠశాల, సంగీత కళాశాల, మఠం వీధిలో ఉన్న శ్రమఫల పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా ర్యాంపుల నిర్మాణం సరిగా ఉన్నాయా.. లేదా?, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, నీటి సరఫరా, పరిసర ప్రాంతాల పరిశుభ్రత వంటి అంశాలను గమనించి లోటుపాట్లను సరిచేయాలని అక్కడున్న అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత కార్యదర్శులదేనన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నామన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలు రహదారులపై ఉండకుండా చూడాలని కార్యదర్శులకు ఆదేశించారు.